


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 160 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 14 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 160 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 14 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును

# జాతికి అంకితం చేస్తాం

- నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు: సీఎం చంద్రబాబు
- నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం సరికాదన్న సీఎం చంద్రబాబు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం
- ఆరోగ్య సేవల మెరుగుకు సంజీవని.. ఫిబ్రవరి 16న రాష్ట్రానికి బిల్ గేట్స్
- విశాఖకు గూగుల్, టీసీఎస్.. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ భారీ రిఫైనరీ



పెన్ పవర్ డెస్క్:పోలవరం–నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.

2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెలల్లో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు.

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు ‘సంజీవని‘ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.



రణవీర్ సింగ్ ను చంపేస్తామంటూ

## బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

- డైరెక్టర్ రోహిత్ శెట్టికి కూడా వార్నింగ్
- వారి వద్ద పనిచేస్తున్న వారిని హత్య చేస్తామని హెచ్చరిక
- వాట్సాప్ లో ఆడియో మెసేజ్ పంపిన దుండగుడు

మిగతా2లో



ఒక్క ఓటుతో వరించిన

## విజయం

- కల్వకుర్తి మున్సిపాలిటీ పదో వార్డు ఫలితాలు
- కాంగ్రెస్ అభ్యర్థికి 259, బీఆర్ఎస్ అభ్యర్థికి 258 ఓట్లు
- పరకాలలోనూ ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడుతున్నాయి. ఒక్క ఓటు అభ్యర్థుల తలరాతను మార్చేసింది. రెండు చోట్ల ఒక్క ఓటుతో

మిగతా2లో



## ఇప్పుడైనా చెప్పండి... అవి చిన్న మాటలా?

- మండలిలో నిప్పులు చెరిగిన నారా లోకేశ్
- ముఖ్యమంత్రి తల్లిపై అంబటి వ్యాఖ్యలు చిన్న మాటలా అని ప్రశ్నించిన లోకేశ్
- శాసనమండలిలో వైసీపీ ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టిన మంత్రి
- మహిళలను కించపరిస్తే ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం
- భారతీరెడ్డి విషయంలో తమ చిత్తశుద్ధిని గుర్తుచేసిన లోకేశ్
- అంబటి వ్యాఖ్యలు తప్పో ఒప్పో తేల్చాలంటూ వైసీపీకి సవాల్

పెన్ పవర్ డెస్క్:“ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే అవి రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి?“ అంటూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తల్లిని కించపరిచేలా

మిగతా2లో

## జగన్ ఒక ‘మర్చంట్ ఆఫ్ డెత్‘... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



- వైసీపీ అధినేత జగన్‌ను ‘మర్చంట్ ఆఫ్ డెత్‘ అంటూ అభివర్ణించిన సోమిరెడ్డి
- జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టమని తీవ్ర ఆరోపణ
- ర్యాలీల్లో చనిపోయిన కార్యకర్తలను కూడా పరామర్శించరని విమర్శ
- తల్లిదండ్రులను దూషించే వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్




## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

- వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై హైడ్రా అవగాహన కార్యక్రమాలు
- కేవలం 30 సెకన్లలో మంటలు వ్యాపించే ప్రమాదం ఉందని రంగనాథ్ వెల్లడి
- నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణం అని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నిప్పుతో ఊహించని ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిఒక్కరూ అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా

మిగతా2లో

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?

- శాసనమండలిలో అంబటి అంశంపై మాట్లాడిన బొత్స
- అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని వ్యాఖ్య
- అంబటిని వేధించిన వారంతా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ఈ అంశంపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై

మిగతా2లో



## నీట్ ఆధారంగా నర్సింగ్ ప్రవేశాలు

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- బీఎస్‌ఈ నర్సింగ్ ప్రవేశాలపై కీలక నిర్ణయం
- నీట్-యూజీ పరీక్ష ఆధారంగా ప్రవేశాలు
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:విద్యా రంగానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలను నీట్–యూజీ పరీక్ష ఆధారంగా నిర్వహించాని నిర్ణయించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. 2026–27 విద్యా సంవత్సరానికి గాను నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్ పరీక్షను విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఉన్నతాధికారులతో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సింగ్ ప్రవేశాలకు ఉత్తమ విధానంపై చర్చించారు. అనంతరం నీట్ పై కీలక నిర్ణయం తీసుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోణి కొట్టిన జనసేన

- మున్సిపల్ ఎన్నికల్లో 200కు పైగా స్థానాల్లో జనసేన పోటీ
- సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జయకేతనం
- స్థానిక నాయకత్వం, కార్యకర్తల కృషితో జనసేన గెలుపు




మిగతా2లో

## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు...

- అమెరికా, ఇరాన్ మధ్య అణు చర్చలు
- యూఎస్ఎస్ జెరాల్డ్ ఫోర్డ్ నౌకను మధ్యప్రాచ్యానికి తరలింపు
- ఇప్పటికే అక్కడ ఉన్న అబ్రహం లింకన్ నౌకకు తోడుగా ఇది రెండో విమానవాహక నౌక
- అణు చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదని ఇటీవలే ట్రంప్ హెచ్చరిక
- ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్న వేళ ఈ పరిణామం
- అమెరికా చర్యతో పశ్చిమాసియాలో కొత్తగా ఆందోళనలు

మిగతా2లో



## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం



- రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన

మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్.. ఇటో లుక్కేయండి ప్లీజ్!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటో లుక్కేయాలంటూ.. దేవదాయ శాఖ అధికారులు కోరుతున్నారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్.. అటవీ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అటవీ శాఖ అధికారులకు.. దేవదాయశాఖ అధికారులకు మధ్య ఓ వివాదం తలెత్తింది. ఈ సమస్యను పరిష్కరించకపోతే.. ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని సదరు సమస్యను పరిష్కరించాలని దేవదాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

**విషయం ఏంటంటే..**

ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో .. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మరో రెండు రోజుల్లోనే మహాశివరాత్రి వేడుకలు కూడా జరగనున్నాయి. శ్రీశైలం దేవస్థానానికి చేరుకునేం దుకు భక్తులకు అనేక మార్గాలు ఉన్నాయి. అయితే.. ఆదినుంచి వస్తున్న ఆచారంలో భాగంగా ఇప్పటికీ కొన్ని వేల మంది భక్తులు.. నడక మార్గంలో శ్రీశైలానికి చేరుకుంటున్నారు. ఇలా నడక మార్గంలో వచ్చేవారు.. నల్లమల అడవిలో 46 కిలో మీటర్ల మేరకు నడవాలి.

ఈ నేపథ్యంలో అటవీ మార్గంలో నడిచే భక్తులకు ఆ శాఖ అధికారులే భద్రత కల్పించాలి. అలాగే.. భక్తుల కు అవసరమైన భోజనం, నీరు. టీ వంటివాటిని కూడా ఏర్పాటు చేయాలి. ఈ ఏడాది మాత్రం అటవీ శాఖ అధికారులు రివర్స్ అయ్యారని దేవదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం.. ఆయా ఏర్పాట్లు చేసేందుకు అటవీ శాఖకు నంద్యాల జిల్లా అధికారులు 5-6 లక్షలవరకు చెల్లిస్తున్నారు. కానీ, ఈఏడాది మాత్రం 60 లక్షల రూపాయలు చెల్లించాలని అటవీ అధికారులు పట్టుబట్టారు. దీంతో ఇరు శాఖల మధ్య వివాదం ముదిరింది. మరోవైపు రెండు రోజుల్లోనే మహా శివరాత్రి వేడుక రానుంది. దీంతో అటవీ మార్గంలో వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. అటవీ శాఖ అధికారుల సహకారం లేకపోవడంతో భక్తులకు సరైన భద్రత, రక్షణ కల్పించలేక పోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేకపోతే.. భక్తులకు ఏదైనా జరిగితే.. అది సర్కారు మొత్తానికీ చెడ్డ పేరు తెస్తుందని హెచ్చరిస్తున్నారు.

# ఇప్పుడైనా చెప్పండి... అవి చిన్న మాటలా?

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేయడాన్ని సమర్థించారు. వైసీపీ అధినేత జగన్ ఈ అంశాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. శుక్రవారం నాడు శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, బొమ్మ ఇజ్రాయేల్ చేసిన ఆరోపణలను లోకేశ్ గట్టిగా తిప్పికొట్టారు. అధికార, ప్రతిపక్ష సభ్యులెవరైనా మహిళలను కించపరిచేలా మాట్లాడకూడదని, అలాంటి వారిని ఎవరూ ప్రోత్సహించవద్దని ఆయన సభకు విజ్ఞప్తి చేశారు. "ఇప్పుడైనా చెప్పండి, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తప్పా ఒప్పా? మీరు దాన్ని సమర్థిస్తున్నారా?" అని వైసీపీ సభ్యులను సూటిగా ప్రశ్నించారు. జగన్ రెడ్డి తల్లి అయినా, ఎవరి తల్లైనా, అక్కాచెల్లెళ్లయినా వారిని కించపరిస్తే ప్రజాప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారని లోకేశ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "మాజీ మంత్రి అంబటి రాంబాబు గౌరవ ముఖ్యమంత్రి గారి తల్లిని అవమానించారు. ఇది వాస్తవమా కాదా? ముఖ్యమంత్రి తల్లిని అంత దారుణంగా మాట్లాడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? అలాంటి వాళ్లను వదిలిపెడతామా? సభ లోపలైనా, బయటైనా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని స్పష్టం చేశారు. మహిళల గౌరవానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ అంశాన్ని తేలికపరిచే ప్రయత్నం చేస్తున్నారని లోకేశ్ మండిపడ్డారు. "అంబటి రాంబాబు కేవలం రెండు చిన్న మాటలు అన్నారని జగన్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పడం సిగ్గుచేటు. ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడిన మాటలు చిన్నవి ఎలా అవుతాయి? సొంత తల్లిని, చెల్లిని గౌరవించే అలవాటు మీకు లేకపోవచ్చు, కానీ మాకు ఆ సంస్కారం ఉంది, బాధ్యత ఉంది. మహిళల జోలికి వెళితే వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, కేవలం మహిళల గౌరవాన్ని కాపాడేందుకే

కఠినంగా వ్యవహరిస్తోందని వివరించారు.

తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని వివరిస్తూ, "మా సొంత పార్టీ కార్యకర్త ఒకరు వైఎస్ భారతీరెడ్డి గారి గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే, తక్షణమే చర్యలు తీసుకుని జైలుకు పంపించాం. అదీ మహిళల పట్ల మాకున్న గౌరవం, మా చిత్తశుద్ధి. కానీ మీరు ఐదేళ్లలో ఏం చేశారు? మా పార్టీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు, ఇదే సభలో మా తల్లిని అవమానించినప్పుడు మీరు ఏం చర్యలు తీసుకున్నారు?" అని లోకేశ్ వైసీపీ నేతలను నిలదీశారు.

## జగన్ ఒక 'మర్చంట్ ఆఫ్ డెత్'... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని అభివర్ణించారు. జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలు అంటే ఎంతో ఇష్టమని సోమిరెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్ని తట్టే నైజం జగన్‌ది. తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు వెళ్లరు. కానీ, బూతులు తిట్టిన వారిని మాత్రం పరామర్శిస్తారు. ర్యాలీలు చేపట్టి ఒకరిద్దరు చనిపోయేలా చేస్తారు. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటాను" అని తీవ్రంగా విమర్శించారు. కేవలం శవ రాజకీయాలు చేసేందుకే జగన్ తన పార్టీని స్థాపించారని ఆయన ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థుల తల్లిదండ్రులను దూషించిన వారిని జగన్ కనీసం కట్టడి చేయరని సోమిరెడ్డి మండిపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటి సంస్కృతి మంచిది కాదన్నారు. నేతల తల్లిదండ్రులను దూషించే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు...

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్న వేళ, ట్రంప్ ప్రభుత్వం తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక అయిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని మరింత పెంచేందుకే ఈ చర్య తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇరాన్‌తో అణు కార్యక్రమంపై చర్చలు విఫలమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు కొలిక్కి రాకపోతే దాడులకు దిగేందుకైనా సిద్ధమేనని అమెరికా సంకేతాలిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన విమాన వాహక నౌకలు అందుబాటులో ఉంటాయి.

న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, కరేబియన్‌లో ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ స్ట్రైక్ గ్రూప్... అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రం మీదుగా పర్షియన్ గల్ఫ్ వైపు పయనిస్తోంది. ఈ నౌకతో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి అత్యాధునిక డిస్ట్రాయర్లు కూడా ఈ బృందంలో ఉన్నాయి. ఈ విమానవాహక నౌక మే నెల ఆరంభం వరకు మధ్యప్రాచ్యంలోనే ఉండే అవకాశం ఉందని, దీంతో దీని మోహరింపు కాలం 10 నెలలకు

పొడిగించవచ్చని తెలుస్తోంది. గతంలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలో జెరాల్డ్ ఫోర్డ్ నుంచే యుద్ధ విమానాలు పాల్గొన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని తీవ్రతరం చేసేందుకే అమెరికా ఈ చర్య తీసుకుందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ యుద్ధ నౌక తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం

పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోణి కొట్టిన జనసేన

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బోణి కొట్టింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జనసేన అభ్యర్థి సమీప ప్రత్యర్థిపై విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయం జనసేన శ్రేణుల్లో మంచి ఉత్సాహాన్ని నింపింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నేరుగా ప్రచారంలో పాల్గొనకపోయినా, స్థానిక నాయకత్వం, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేసిన కృషి ఈ గెలుపుకు కీలకంగా నిలిచింది. ముఖ్యంగా యువత, మార్పు కోరుకునే ఓటర్లు జనసేన వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. తెలంగాణలో బలపడాలని చూస్తున్న జనసేనకు ఈ విజయం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నేరేడుచర్లలో జనసేన కార్యకర్తల్లో ఇప్పుడు కొత్త ఉత్తేజం కనిపిస్తోంది. మొత్తం 200కు పైగా స్థానాల్లో పోటీ చేసిన జనసేనకు ఈ మొదటి గెలుపు మంచి ఊపునిస్తోంది.

# అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?

- మొదటి పేజి తరువాయి

విమర్శలు గుప్పించారు. అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా? అని ఆయన ప్రశ్నించారు. మహిళల విషయంలో ఎవరు తప్పు చేసినా తప్పేనని అన్నారు. అంబటి రాంబాబు తల్లిని తిట్టిన వీడియోలు ఉన్నాయని తెలిపారు. అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని బొత్స అన్నారు. ఆయన విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే క్షమాపణ చెప్పారని తెలిపారు. అంబటిని వేధించిన వారంతా భవిష్యత్తుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడి చేయడం సరికాదని అన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై కూడా దాడి చేశారని విమర్శించారు. మహిళలను బయటకు తీసుకొచ్చి రాజకీయ మైలేజీ కోసం ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## రణవీర్ సింగ్ ను చంపేస్తామంటూ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

బాలీవుడ్ లో ప్రముఖ నటుడు రణ్ వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్ వీర్ ను, అతడి వద్ద పనిచేస్తున్న వారినీ చంపేస్తానని దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇదే తరహా బెదిరింపులు చేశాడు. ఈ మేరకు వాట్సాప్ లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ మెసేజ్ తో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే వారితో పాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు.

**మెసేజ్ లో ఏముందంటే..**

"రణ్ వీర్ సింగ్.. నీ భవిష్యత్తులో ఏడు తరాలు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లైంట్ చేసినట్టున్నావు.. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు.. వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టార్గెట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైముంది. హత్యలు మొదలయ్యే లోపే మేలుకో" అంటూ దుండగుడు బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని హెచ్చరించాడు.

## ఒక్క ఓటుతో వరించిన విజయం

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ అభ్యర్థులను విజయం వరించింది. కల్వకుర్తి మున్సిపాలిటీలోని పదో వార్డులో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య విజయం దోబూచులాడింది. తొలుత కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ కు రెండు ఓట్ల మెజారిటీ రాగా బీఆర్ఎస్ అభ్యర్థి తాహిర్ రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు మరోసారి ఓట్లు లెక్కించగా.. ఎజాస్ కు 259 ఓట్లు, తాహిర్ కు 258 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

**పరకాలలో..**

పరకాల మున్సిపాలిటీలోని 17వ వార్డు ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి బొచ్చు సుభద్రకు 369 ఓట్లు పోలవగా.. బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరపు రజినికి 368 ఓట్లు వచ్చాయి. దీంతో రజిని రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకోగా రెండోసారి కౌంటింగ్ చేసినా ఫలితంలో మార్పులేదు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి బొచ్చు సుభద్ర గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

- మొదటి పేజి తరువాయి

పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఓ అవగాహనా కార్యక్రమంలో ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. నగరంలో గతంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను విశ్లేషిస్తే, నిబంధనలను ఉల్లంఘించడమే ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది" అని తెలిపారు. వేసవిలో పొడి వాతావరణం కారణంగా ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హైడ్రా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని కమిషనర్ వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని అరికట్టవచ్చని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

## 'వందేమాతరం' పూర్తి గీతాన్ని పంచుకున్న విజయసాయిరెడ్డి... కీలక వ్యాఖ్యలతో ట్వీట్!

ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?" అని ప్రశ్నించారు. గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా








# శివతేజోమయం... కుమారరామం



**సామర్లకోట, పెన్ పవర్, ఫిబ్రవరి 12 :** ఆంధ్రదేశం పరమశివుని ఆత్మలింగ ప్రభాభాసితమైన త్రిలింగ ధరణి. ఇక్కడ వెలసిన క్షేత్రరాజాలలో 'పంచారామాలు' అత్యంత విశిష్టమైనవి. అందునా కార్తికేయ ప్రతిష్ఠితమైన శ్రీ కుమార భీమేశ్వరస్వామి ఆలయ ప్రాశస్త్యం అనన్యం.

**పురాణగాథ**

పురాణేతిహాసాల ప్రకారం, తారకాసురుడనే రాక్షసేశ్వరుడు పరమేశ్వరుని గురించిన ఘోర తపస్సు ఆచరించి, అజేయమైన 'ఆత్మలింగాన్ని' వరంగా పొందుతాడు. త్రిలోక కంటకుడై ప్రవర్తిస్తున్న ఆ అసురుణ్ణి సంహరించడం సామాన్య దేవతలకు అసాధ్యమవుతుంది. కేవలం శివతేజస్సుతో జనించిన బాలుని చేతిలోనే అతడికి మరణం సంభవిస్తుందని గ్రహించిన దేవతలు, పార్వతీ,పరమేశ్వరులను ప్రార్థించగా, అగ్నితేజస్సుతో షణ్ముఖుడు (కుమారస్వామి) ఉద్భవిస్తాడు. యుద్ధ రంగమున కుమారస్వామి తన పాశుపతాస్త్రంతో తారకాసురుని కంఠమున ఉన్న ఆత్మలింగాన్ని భేదించగా, ఆ మహాలింగం ఐదు శకలాలై ధరాతలమున ఐదు పుణ్యక్షేత్రాలుగా అవతరించాయి. అవే పంచారామ క్షేత్రాలు. అందులో ప్రథమ శకలాన్ని కుమారస్వామి స్వయంగా ఈ క్షేత్రమున ప్రతిష్ఠించడం వల్ల దీనికి 'కుమారరామము' అనే సార్థకనామం ఏర్పడింది.

**ఆలయ నిర్మాణం - చారిత్రక వైభవం**

చారిత్రక ఆధారాల ప్రకారం, ఈ ఆలయ నిర్మాణం క్రీ.శ. 892-922 మధ్య కాలంలో చాళుక్య భీమ భూపాలుని చేత సంకల్పించబడింది. అందుకే ఈ స్వామిని కుమార భీమేశ్వరుడు అని పిలుస్తారు. తదనంతరం కాకతీయ చక్రవర్తుల పరిపాలనా కాలంలో (క్రీ.శ. 1340 - 1466) ఈ ఆలయ ప్రాకార మండపాలు మరింత శోభాయమానంగా పునర్నిర్మించబడ్డాయి. ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని పోలి ఉండే ఈ మందిరం, శిల్పకళా వైభవానికి నిలువుటద్దం.

**క్షేత్ర విశిష్టతలు & ఉపాలయాలు**

ఇక్కడి శివలింగం సుమారు 14 అడుగుల ఎత్తున శ్వేతవర్ణ స్ఫటిక శోభతో విరాజిల్లుతోంది. గర్భాలయం రెండు అంతస్తులుగా ఉండి, భక్తులు మొదటి అంతస్తులో స్వామివారి ముఖదర్శనాన్ని, క్రింద పాదదర్శనాన్ని చేసుకునే అపురూప సౌకర్యం ఉంది.

**శక్తి పీఠం**

స్వామివారికి కుడిభాగంలో జగన్మాత శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి కొలువై భక్తులను అనుగ్రహిస్తోంది.

**పరివార దేవతలు**

ఆలయ ప్రాంగణంలో క్షేత్రపాలకుడైన కాలభైరవుడు, మహాకాళి, వీరభద్రుడు, గణపతి, ఏకశిలా నిర్మితమైన నందీశ్వరుడు దర్శనమిస్తారు. ప్రకృతి కూడా పరమశివుని అర్చించే అద్భుత ఘట్టం ఇక్కడ చోటుచేసుకుంటుంది. చైత్ర, వైశాఖ మాసాలలో సూర్యోదయ వేళ భానుడి కిరణాలు నేరుగా స్వామివారి పాదపద్మాలను, సాయంత్రం వేళ అమ్మవారి పాదాలను స్పృశించడం ఈ క్షేత్ర ఆధ్యాత్మిక వైశిష్ట్యానికి పరాకాష్ఠ.

**ఉత్సవాలు**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఇక్కడ జరిగే కళ్యాణ మహోత్సవం కనులపండువగా ఉంటుంది. కార్తీక మాస దీపోత్సవాలు, శరన్నవరాత్రి వేడుకలు భక్తులకి ఆధ్యాత్మికానందాన్ని ప్రసాదిస్తాయి. కైలాస నగరిగా భాసిల్లే ఈ కుమారరామ క్షేత్రాన్ని దర్శించి, ఆ పరమశివుని కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరుకుంటూ...

ఓం నమః శివాయ!

సేకరణ
ఎన్.ఏ.వి.కె.రామ్
రిపోర్టర్. పెద్దాపురం

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## కోనసీమలో పర్యాటక అభివృద్ధి కి కృషి

– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**కోనసీమలో పలు ప్రాంతాలలో పర్యాటకం గా అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని దీనిలో భాగంగా జిల్లా పర్యాటక మండలి సూచించిన రెండు పర్యాటక ప్రదేశాలలో లీజు కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడు తున్నాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ ఆడిటోరియం, కేఫెటెరీయ, రెస్టారెంట్, వెయిటింగ్ హాల్, సాహస క్రీడలు నిర్వహణ కొరకు ఆసక్తిగల సంబంధిత ఆతిథ్య రంగం లో కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వ్యక్తులు, సంస్థల నుండి బిడ్లు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీటిలో మొదటిది మామిడికుదురు మండలం పాశర్ల పూడి గ్రామం నందు ఓపెన్ ఆడిటోరియం, కేఫెటెరీయ, రెస్టారెంట్, వెయిటింగ్ హాల్, సాహస క్రీడలు నిర్వహణ నిమిత్తం 2833 చ.మీ. కనీస బాడుగ రూ.5లక్షలు చెల్లించనున్నట్లు తెలిపారు. రెండవది మామిడికుదురు మండలం ఆదుర్రు గ్రామం నందు ఓపెన్ ఆడిటోరి యం, కేఫెటెరీయ రెస్టారెంట్, వెయి టింగ్ హాల్, సాహస క్రీడలు నిర్వహణ కొరకు 4047 చ.మీ. ఎకరం కనీస బాడుగ రూ.3లక్షలు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు రూ 5వేలు డిపాజిట్ ను అధ్యక్షులు జిల్లా పర్యాటక కౌన్సిల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ పేరున డి డి రూపం లో ఇచ్చి బిడ్ ఫారంను జిల్లా పర్యాటక అధికారి, కోఆర్డినేట్ సెక్షన్, కలెక్టరేట్ కార్యాలయం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా, అమలాపురం నందు ఈనెల 16 నుండి మార్చి 2 తేదీ గడువు లో ఉదయం 11.00గం. నుండి సాయంత్రం 3.00 గం. కార్యాల యపు పనిదినాలలో పొందాలన్నారు. ఈనెల 16 వ తేది నుండి మార్చి 2 వ తేదీ వరకు కార్యాలయపు పని వేళల లో ఉదయం 11. 00గం నుండి సాయంత్రం 3.00గం. వరకు బిడ్ ఫారాలు స్వీకరించబడునన్నారు. మార్చి రెండవ తేదీ సాయంత్రం 4.00 గంటల కు బిడ్లు ఓపెన్ చేయబడునన్నారు. బిడ్లు వేయుటకు కావలసిన అర్హతలు, నిర్వహణ నియమావళి, వార్షిక లీజు స్థిరీకరణ షెడ్యూల్ నందు పొందుపరచడం జరిగిందన్నారు. బిడ్లు రద్దు పరచు అధికారం జిల్లా కలెక్టర్ కు కలదన్నారు. ఇతర వివరములకు జిల్లా పర్యాటక అధికారి పర్యాటక శాఖ, కోనసీమ జిల్లా సంప్రదించాల్సిన చరవాణి నెంబర్ 9121725757 గా నిర్దేశించామని జిల్లా కలెక్టర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# ఉపాధి హామీ నిధులపై ముసుగులో ముసురుతున్న మర్మం!



## రూ.8 కోట్ల పనులపై సమాచారం గోప్యం ఎందుకు?

## వివరాలు అడిగితే 'పై ఆదేశాలు' అంటూ జేఈ తేల్చి చెబుతున్న తీరుపై అనుమానాల మబ్బులు



**కాజులూరు, పెన్‌పవర్, ఫిబ్రవరి 13:** గ్రామీణ పేదలకు ఉపాధి కల్పనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల వినియోగంపై కాజులూరు మండలంలో అనుమానాల మబ్బులు కమ్ముకుంటున్నాయి. సుమారు రూ.8 కోట్లతో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు మంజూరైన పనులపై స్పష్టత లేకపోవడం, అధికారుల మౌనం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.వివరాలు అడిగితేడ 'ఇవ్వలేను' అంటున్న జేఈ,మండల పంచాయతీరాజ్ జూనియర్ ఇంజనీర్ (జేఈ) శంకర్ వద్ద పనులకు సంబంధించిన ఎస్టిమేట్ కాపీలు, వర్క్ ఆర్డర్‌లు కోరగా,"నా వద్ద సమాచారం లేదుడ ఉన్నా ఇవ్వలేనుడ పై అధికారుల ఆదేశాలు ఉన్నాయి" అంటూ ఖరాఖండీగా సమాధానం ఇవ్వడం సంచలనంగా



మారింది.ప్రజా నిధులతో జరుగుతున్న పనుల వివరాలు వెల్లడించకపోవడం ఏ చట్టం కిందో స్పష్టం చేయకుండానే "సమాచారం ఇస్తే అధికారులంతా ఇరుక్కుంటారు" అన్న వ్యాఖ్యలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయి.ఎస్టిమేట్‌లు లేవుడ వర్క్ ఆర్డర్‌లు లేవు!ఉపాధి హామీ నిధుల పర్యవేక్షణ బాధ్యత కలిగిన అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.వి. లక్ష్మి మొత్తం రూ.8 కోట్లకు పైగా పనులు మంజూరైన విషయం అంగీకరించినా,తన వద్ద ఎస్టిమేట్ కాపీలు, వర్క్ ఆర్డర్‌లు లేవని వెల్లడించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి,ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంత్ కూడా అదే మాట పునరావృతం చేశారు. "మేము జేఈ ఆదేశాల మేరకే పని చేస్తాం. వివరాలు ఇవ్వగలిగేది ఆయనే" అని చెప్పడం గమనార్హం.

**'గోప్య సమాచారం'గా పనుల వివరాలా?**

ప్రజా ధనంతో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను గోప్యంగా ఉంచాలనే ధోరణి ప్రశ్నార్థకంగా మారింది.వివరాలు అడిగిన ప్రతినిధులకు "దరఖాస్తు చేయండి" అంటూ ఒకరినొకరు చూపించుకోవడం అధికార యంత్రాంగంలో సమన్వయ లోపాన్ని బహిర్గతం చేస్తోంది.పనులు ఎక్కడ? ప్రారంభోత్సవాలకే పరిమితమై, కొన్ని చోట్ల పనులు ప్రారంభం కాకుండానే నిలిచిపోయాయి.మరికొన్ని చోట్ల కాంట్రాక్టర్లు అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ లేకుండానే పనులు చకచకా పూర్తి చేస్తున్నట్టు సమాచారం.ఈ పరిణామాలు నిధుల వినియోగంపై పారదర్శకత ఎక్కడ అన్న ప్రశ్నను లేవనెత్తుతున్నాయి.ప్రజల డిమాండ్ మంజూరైన పనుల పూర్తి జాబితా విడుదల చేయాలిఎస్టిమేట్‌లు, వర్క్ ఆర్డర్‌లు గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలి.పనుల ప్రగతిపై సోషల్ ఆడిట్ నిర్వహించాలి,బాధ్యులపై ఉన్నతస్థాయి విచారణ జరపాలి ప్రజా నిధుల విషయంలో సమాచారం ఇవ్వకుండా మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోంది."పనులు సక్రమంగా జరుగుతున్నా యంటే వివరాలు వెల్లడించడంలో భయం ఎందుకు?" అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంది.కాజులూరు మండలంలో ఉపాధి హామీ పనులపై ముసుగులో దాగిన మర్మం వెలుగులోకి రావాలంటే పారదర్శకతే మార్గమని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## గండేపల్లి లో 30 లక్షలతో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**గండేపల్లి పెన్ పవర్, ఫిబ్రవరి 13:** కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్లకు మహర్దశ పట్టిందని అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ కూటమి ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించడం జరుగుతుందని గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు అన్నారు. గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గండేపల్లి లోని విప్పర్ల సుబ్బరాజు ఇంటి నుండి టాశీకాల వీర్రాజు ఇంటి వరకు ఉపాధి హామీ నిధులు 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు శుక్రవారం రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు శంకుస్థాపన చేశారు. జగ్గంపేట నియోజకవర్గంలోని సిమెంట్ రోడ్లు జ్యోతుల నెహ్రూ హయాంలోనే ఎక్కువ నిర్మించడం జరిగిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లన్నీ తారు రోడ్లుగా మార్చి మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లన్నీ కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, యలమాటి కాశి, సుంకవిల్లి రమేష్, పైల వెంకన్న, ముంగర సూర్యరావు, పోతుల బుల్లిదొర, మాచిన బాబురావు, కంటిపూడి జిమ్మీ, బోల్లిన వేణు,చాగంటి కృష్ణమోహన్, వెంపాటి రాంబాబు, ఉండవల్లి రాధాకృష్ణ, పెనుగాడి నాగరాజు, సానిపినీ తాతారావు, గువ్వల గాంధీ,కొమ్ముకూరి శ్రీను, యడ్ల వీరబాబు, మాచిన హరిబాబు,గూనూరి ముసలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేలంకలో దేవరమ్మ తల్లి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం.

-11 రోజుల పాటు జరగనున్న అమ్మవారి సంబరాలు



**కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి 13:**మండలం వేలంక గ్రామంలో వేంచేసియున్న ఎరికిరెడ్డి కుటుంబీకుల ఆడపడుచు శ్రీ శ్రీ శ్రీ దేవరమ్మ తల్లి అమ్మవారి ఆలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో శుక్రవారం సుమారు 3000 మందికి పైగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అమ్మవారితో పాటు ఆలయాన్ని పచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.11 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడంలో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలను పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పుర వీధుల్లో ఊరేగించడంతో పాటు భజన కీర్తనలు,విశేష పూజలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామపెద్దలు,ప్రజలందరూ పాల్గొని అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎరికిరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పూర్వీకుల నుండి మా ఇంటి ఇలవేల్పు అయిన దేవరమ్మ అమ్మవారి సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలియచేసారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా దేవరమ్మ అమ్మవారు ప్రసిద్ధికెక్కారని, కొలిచిన వారిని కంటికి రెప్పలా కాపాడే దేవరమ్మ అమ్మవారి సంబరాలు గ్రామ ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసికెళుతున్నామని వివరించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకి,ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు.దేవరమ్మ అమ్మవారి కృపా కటాక్షాలతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో విజయవంతంగా ముగిసిన ఐ.ఓ.టి శిక్షణ శిబిరం



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 13:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం డేటా సైన్స్ మరియు కంప్యూటర్ సైన్స్ ఙ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం నిర్వహించిన 5 రోజుల ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) శిక్షణా శిబిరం విజయవంతంగా ముగిసింది అని డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు

ఈ సందర్భంగా డా. ఎం. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై స్పష్టమైన అవగాహనతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమైందని ఆయన పేర్కొన్నారు.ఈ శిబిరంలో ఐఓటీ యొక్క ప్రాథమిక సూత్రాలు, సెన్సార్ల వినియోగం, నెట్‌వర్క్ అనుసంధానం, క్లౌడ్ సాంకేతికత, తక్షణ డేటా విశ్లేషణ వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ అందించబడింది. విద్యార్థులు స్మార్ట్ గృహం, స్మార్ట్ వ్యవసాయం, స్మార్ట్ ఆరోగ్య సేవలు వంటి ప్రాజెక్టులు రూపొందించి తమ ప్రతిభను ప్రదర్శించారు.ముగింపు కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్-చాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్, ప్రో వైస్-చాన్సలర్ (ఇంజినీరింగ్ ఙ సైన్స్) డా. ఎ. రమేష్, ప్రో వైస్-చాన్సలర్ (అకాడెమిక్) డా. ఎస్. రమా శ్రీ, ఫ్రెష్‌మన్ విభాగం అసోసియేట్ డీన్ డా. ఎ. వానతి, విభాగాధిపతులు డా. ఎన్. సెల్వమలార్, డా. జి. చిన్న రామ్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకునే దిశగా ముందడుగు వేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ అరాచక పాలనను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి.





- కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలి.
- సి.బిఐ, తేల్చి చెప్పినా తిరుపతి లడ్డుపై ప్రభుత్వ దుష్ప్రచారం భక్తులు గమనిస్తున్నారన్నారు.
- ముద్రగడ నివాసంలో జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ కుమార్.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 13**:కూటమి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని, జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు, హైకోర్టు మాజీ న్యాయమూర్తి,జడ శ్రావణ్ కుమార్ అన్నారు.

కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడిలో మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను, ఆయన కుమారుడు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబును జడ శ్రావణ్ కుమార్,మాజీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా జడ శ్రావణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిచారు,రాజకీయాలకు సంబంధం లేని మహిళలు, పిల్లల మీద దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. పోలీసుల సమక్షంలోనే ఈ దాడులు జరగడంవిచారకరమన్నారు.ముద్రగడ పద్మనాభం లాంటి వ్యక్తులు మాలాంటి వ్యక్తులకు రోల్ మోడల్ గా ఉన్నంతవరకు రాజకీయాలు స్పష్టంగా,సూటిగా నడిపించడానికి మేము పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతామన్నారు.ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి,హోం మంత్రి మొత్తం కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కి బహిరంగంగా వాళ్ళ సొంత రాజకీయ అజెండాగా అమలు చేస్తున్నారన్నారని ఆరోపించారు.

ఇలాంటి సంస్కృతిని ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వానికి 2029 లో బుద్ధి చెప్పే రోజు ఖచ్చితంగా ఉంటుందని,కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు.ఇంట్లో ఉండగా మహిళలు, చిన్న పిల్లల మీద దాడి చేసి చంపే ప్రయత్నం చేస్తే ఆ ఘటనను ఖండించక పోవడంపై తీవ్రంగా ధ్వజమెత్తారు.ఆ రోజు చంద్రబాబు సతీమణి భువనేశ్వరి మీద అసెంబ్లీలో ఒక మాట అంటే మేము అందరమూ చంద్రబాబుకు మద్దతుగా రాలేదా అని గుర్తు చేసారు.రాజకీయాల్లో ఒక తప్పు మాట మాట్లాడితే 53 కేసులు పెట్టి లోపల వేయడమే కాకుండా, వాళ్ళ ఇళ్ల మీద దాడులు చేస్తే రేపటి రోజున ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అంబటి ఇంటి పై దాడి చేసిన వ్యక్తులను ఏ జైల్లో పెట్టారని ముఖ్యమంత్రి చంద్రబాబును జడ శ్రావణ్ కుమార్ ప్రశ్నించారు. తిరుపతి లడ్డులో ఏ విధమైన కల్తీ జరగలేదని సిబిఐ చెప్పినప్పటికీ పదే పదే దుష్ప్రచారం చేయడాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వెంకటేశ్వర స్వామి భక్తులు గమనిస్తున్నారన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈసమావేశంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి,వైసిపి నాయకులు గౌతు స్వామి, వాసిరెడ్డి జమీల్, బదిరెడ్డి గోవిందు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్, రామిశెట్టి నాని,గుడాల వెంకటరత్నం,పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు'
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## తూతు మంత్రంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**కాత్రేనికోన పెన్ పవర్ ఫిబ్రవరి 13:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో అవినీతిని అరికట్టడానికి నిర్వహించే సామాజిక తనిఖీ ప్రజా వేదికకు ప్రజా ప్రతినిధులు,కూలీల లేకపోవడం గమనార్హం,కాత్రేనికోన

మార్కెట్ యార్డ్ ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం ఎంపిడిఓ బి రాజేశ్వర రావు అధ్యక్షతన జరిగింది,కాత్రేనికోన మండల పరిధిలో 16 గ్రామ పంచాయతీ పరిధిలో 641 జరిగిన పనులపై 10 కోట్ల11లక్షల55 వేల 375 రూపాయలు పనుల చేశారన్నారు

కూలీలు,లబ్ధిదారులు హాజరు కాకపోవడంతో కేవలం అధికారులు,సిబ్బందితోనే సమావేశాలను నిర్వహించారు.

ఒక్కొక్క పిల్డ్ అసిస్టెంట్ దగ్గర నుండి ఆడిట్ పేరుతో పది వేల రూపాయలు వసూలు చేశారని పలువురు ఆరోపించారు.

# పోస్టర్ ఆవిష్కరణ



**గండేపల్లి, పెన్ పవర్, ఫిబ్రవరి, 13:**ఈనెల 17 వ తేదీ నేషనల్ డి వార్మింగ్ డే ( జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ) పురస్కరించుకొని శుక్రవారం గండేపల్లి మండల కార్యాలయంలో ఎంపీడీవో హరికృష్ణ సత్యారెడ్డి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గండేపల్లి వైద్యాధికారి నరేష్, మరియు ఎంఈఓ చేతుల మీదుగా ఎన్ డి డి పోస్టర్ ఆవిష్కరణ చేయబడింది, దీనిలో భాగంగా మండలంలోని 41 ప్రభుత్వ పాఠశాలలు, 12 ప్రైవేటు పాఠశాలలు,2 కాలేజీలు మరియు 35 అంగన్వాడీ కేంద్రంలలో మాత్రల పంపిణీ చేయడం కొరకు ఆరోగ్య సిబ్బందికి ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు ఎంపీడీవో చేతుల మీదుగా అందించడం జరిగినది, ఈ నెల 17వ తేదీన 1 నుంచి 19 సంవత్సరాలు పిల్లలందరికీ మాత్రలను మ్రింగించడం జరుగుతుంది మరియు మిగిలిపోయిన పిల్లలకు ఈ నెల 24వ తేదీన మ్రింగించడం జరుగుతుందని తెలిపారు.

## కాలువ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయాలని ఇరిగేషన్ మంత్రి నిమ్మలను కలిసిన ఎమ్మెల్యే గిడ్డి



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కలిశారు. ఈ సందర్భంగా పి. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై మంత్రి తో సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో కాలువ ప్రతిష్టాత్మకంగా, భద్రంగా ఉండేందుకు రక్షణ గోడ నిర్మాణం అత్యవసరమని ఎమ్మెల్యే వివరించారు. ఈ పనులకు సంబంధించి సుమారు రూ. 2 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించామని, వాటిని త్వరితగతిన ఆమోదించి నిధులు మంజూరు చేయాలని మంత్రి ని కోరారు. నియోజకవర్గానికి సంబంధించిన ఇతర సాగునీటి, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించగా, మంత్రి సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలను పరిశీలించి త్వరలోనే నిధులు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అవగాహనతోనే సోషల్ మీడియా పోస్టులు పెట్టాలి.



- అభ్యంతరకర పోస్టులపై అడ్మిన్‌లే బాధ్యులు
- డీఎస్పీ టి.ఎస్.ఆర్.కె.ప్రసాద్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో చేసే పోస్టులు సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, అందువల్ల వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు, వినియోగదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించా లని అమలాపురం డీఎస్పీ టి.ఎస్.ఆర్. కె.ప్రసాద్ సూచించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్ ఆదేశాల మేరకు అమలాపురంలో సోషల్ మీడియా దుర్వినియోగం, శాంతిభద్రతల సమస్యలపై వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు, వినియోగదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వచ్చే సందేశాలు, పోస్టులు ప్రజల్లో అపోహలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు పాటించవలసిన నిబంధనలు, చట్టపరమైన పరిణామాలపై వివరించారు. వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు, మత విద్వేషాలను పెంపొందించే సందేశాలు ప్రచారం జరిగితే గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యంతరకర పోస్టులను వెంటనే తొలగించాలని సూచించారు.

వాస్తవాలు నిర్ధారించుకోకుండా నకిలీ వార్తలను షేర్ చేయడం వల్ల శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లు తుందని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలు, మహిళల గౌరవానికి భంగం కలిగించే పోస్టులు, తప్పుడు ప్రచారాలకు పాల్పడితే ఐటీ చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.

సమాజంలో అశాంతిని రేకెత్తించే ప్రయత్నాలు ఎవరు చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సోషల్ మీడియాను సమాచార మార్పిడి, సామాజిక ప్రయోజనాలకే పరిమితం చేయాలని, దాన్ని వేధింపులు లేదా తప్పుడు ప్రచారాలకు వేదికగా మార్చుకోవద్దని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సబ్‌డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు, సోషల్ మీడియా వినియోగదారులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు భక్తులు భారీగా తరలి రావాలి.



-భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశీబాబు.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో ఏలా నది తీరాన వేంచేసియున్న శ్రీ పర్వత వర్ధినీ సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి ఆలయ వద్ద నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు భక్తులు భారీగా తరలి రావాలని భూపాలపట్నం గ్రామ సర్పంచ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డి కాశీబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం జగ్గంపేట సిఐ, వై ఆర్ కె, శ్రీనివాస్, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ,తహసీల్దార్, జె చిరంజీవి,లతో కలిసి శివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాశీబాబు మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు కాశీబాబు తెలిపారు. ఆదివారం శివరాత్రి రోజున ఏలా నదిలో పవిత్ర స్నానమాచరించి,స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కాశీబాబు ఈ సందర్భంగా కోరారు. వారి వెంట రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం.....

శ్రీ కొండ రాజల బాబుఆలయంలో ప్రత్యేక పూజలులో పాల్గొన్న వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ.





**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ కొండరాజుల బాబు ను ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు శుక్రవారం దర్శించుకున్నారు. మండల పరిధి రమణయ్య పేట గ్రామంలో ఉన్న కొండరాజులు బాబు తీర్థ జాతర మహోత్సవాలు నెలరోజులపాటు గిరిజనులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. నేటితో నాలుగు వారాలు పాటు నిర్వహించిన ఉత్సవాలు శుక్రవారంతో ముగుస్తాయి.ఈ నేపథ్యంలో ముద్రగడ గిరిబాబు వైసీపీ శ్రేణుల తో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్యపేట శ్రీ కొండ రాజుల బాబు ఉత్సవ కమిటీ గిరిబాబుకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు గిరిబాబుకు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరించారు. ఈ సందర్భంగా గిరిబాబు స్థానిక ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏలేశ్వరంలో ఏలేరు నది తీరాన ఉన్న శైవక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాటులను, స్నానాల రేవులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవిందు, సీనియర్ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, సఖి రెడ్డి బుజ్జి, యర్రవరం సర్పంచ్ భీశెట్టి అప్పలరాజు, రమణయ్యపేట సర్పంచ్ రమేష్ రాజు, సుంకర రాంబాబు, సామంతల సూర్య కుమార్, జువ్విన వీర్రాజు, గుల్లంపూడి గంగాధర్, గొంతు రెడ్డి సతీష్, లోగీసు శేఖర్, గోళ్ళ నాగేశ్వరరావు, ముద్రగడ సురేంద్ర, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్ పవర్

శనివారం 14 ఫిబ్రవరి 2026

# కోనసీమ తిరుమల వాడపల్లిలో లక్ష తులసి పూజ మహోత్సవం





**ఆత్రేయపురం పెన్ పవర్ ఫిబ్రవరి 13:**కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధానంలో మాఘ బహుళ ద్వాదశి మహాపర్వాన్ని పురస్కరించుకుని లక్ష తులసి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవాలలో భాగంగా జరిగిన ఈ మహోత్సవంలో సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పంచామృత మండపారాధన, కుంభపూజ, బ్రహ్మన్యాసం, మహాస్నపనం, అగ్నిమథనం, అగ్నిప్రతిష్ఠాపన, తులసి బృందార్చన అనంతరం స్వామివారికి లక్ష తులసీదళాలతో విశేష అర్చన నిర్వహించారు.

అలాగే ఉభయ దేవేరులకు దశసహస్ర కుంకుమ పూజ, క్షీరతర్పణం, ప్రధాన హోమం, మహాపూర్ణాహుతి, మహాదాశీర్వచనం, నీరాజనం, తీర్థప్రసాద గోష్టి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు పర్యవేక్షణలో సక్రమంగా జరిగింది.

ఈ మహోత్సవంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందారు. గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



**ద్రాక్షారామ/రామచంద్రపురం ఫిబ్రవరి 13:**ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేపట్టేందుకు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు దేవస్థానం ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం రామచంద్రపురం డివిజన్ అధికారి డి. అఖిల ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో ఆలయ సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గ భవాని , ద్రాక్షారామ సబ్ఇన్స్పెక్టర్ , హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎలక్ట్రికల్ ఏఈ , రామచంద్రపురం ఎండిఓ తదితర వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. వివిధ శాఖల అధికారులకు శ్రీమతి అఖిల గారు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేస్తూ, మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

## 108 ఉద్యోగుల జీతాల పెంపుపై హర్షం.




**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 13;**రాష్ట్ర వ్యాప్తంగా 108 ఉద్యోగులకు జీతాల పెంపుపై ఏపీ108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. 108 వాహనంలో పని చేస్తున్న ఈఎంటీ, పైలట్లకు పెంచిన రూ రెండు వేలును ఈనెల వేతనం తో కలిపి ఉద్యోగులు అందుకున్నారు. వేతనాల పెంపు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఆలమూరు మండల 108 ఉద్యోగులు ఈసందర్భంగా శుక్రవారం కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే 108 వాహన సర్వీసులో ఐదు లేదా పది యేళ్లు పూర్తిచేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ గా వేతన సవరణ చేస్తామని ప్రకటించడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహక విధానాల ద్వారా ఆపదలో ఉన్న ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని యూనియన్ నేతలు ప్రకటించారు.

# 2027 భారత జనాభా గణనను పటిష్టంగా నిర్వహించాలి






**జిల్లా రెవెన్యూ అధికారి టి. తిప్పేనాయక్**

**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 13:**జిల్లాలో 2027 భారత జనాభా గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు అవసరమైన సన్నాహక చర్యలను సత్వరం పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) టి. తిప్పేనాయక్ సెన్సస్ చార్జ్ ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో డిఆర్ఓ తహశిల్దారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి పదేళ్లకొకసారి నిర్వహించే భారత జనాభా గణన దేశ, రాష్ట్ర, జిల్లాల సమగ్రాభివృద్ధికి అవసరమైన ఖచ్చితమైన ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గతంలో 2011లో నిర్వహించిన జనాభా గణనను 2021లో చేపట్టాల్సి ఉన్నప్పటికీ కోవిడ్ మహమ్మారి కారణంగా సాధ్యపడలేదని, అందువల్ల కేంద్ర ప్రభుత్వం సెన్సస్ ఆఫ్ ఇండియా 2027 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రెండు దశల్లో గణన

జనవరి 2026 నుండి ప్రారంభమైన ప్రక్రియ రెండు దశలుగా జరుగుతుందని తెలిపారు. మొదటి దశ: ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 మధ్య రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించే 30 రోజులపాటు హౌస్ లిస్టింగ్ సెన్సస్. రెండవ దశ: ఫిబ్రవరి 2027లో దేశవ్యాప్తంగా ఏకకాలంలో జనాభా గణన

జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్గా, జాయింట్ కలెక్టర్ అదనపు ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్గా వ్యవహరిస్తారని, జిల్లా రెవెన్యూ అధికారి డిస్ట్రిక్ట్ సెన్సస్ ఆఫీసర్గా పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారని వివరించారు. మండలాల్లో తహశిల్దారులు, మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీసర్లుగా, ఎంపీడీవోలు అదనపు చార్జ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్యూరేషన్ బ్లాకుల గుర్తింపు -- శిక్షణపై దృష్టి

ప్రతి 700 నుండి 800 జనాభా కలిగిన ఆవాసాలను ఎన్యూరేషన్ బ్లాకులుగా గుర్తించాలని సూచించారు. బ్లాక్ ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకంతో పాటు వారికి మాస్టర్ ట్రైనర్లు, ఫీల్డ్ ట్రైనర్ల ద్వారా సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

హౌస్ లిస్టింగ్ దశకు ముందుగా మున్సిపాలిటీలు, మండలాల్లో కొత్తగా విస్తరించిన కాలనీల్లో ఇంటి నెంబర్లు లేని ఇళ్లకు తక్షణమే నెంబర్లు కేటాయించాలని సూచించారు.

బ్లాకుల గుర్తింపు, ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమాలను మార్చి 1వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి పి. త్రినాథ్, కాకినాడ ఆర్డిఏ ఎస్. మల్లిబాబు, కలెక్టరేట్ సెక్షన్ అధికారి ఎం. జగన్నాథం పాల్గొని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సెన్సస్ 2027 నిర్వహణ అంశాలపై తహశిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలకు సమగ్ర వివరణ ఇచ్చారు.

# మాజీ మంత్రి అంబటి తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే సత్య ప్రభ

-తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం పక్కదారి పట్టించడమే వైసీపీ లక్ష్యం.



**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**రాజకీయ నాయకులు అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన పోరాడాలని, హుందాతనంగా వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభఅన్నారు. ఈ మేరకు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వైకాపా నేతల తీరును తీవ్రంగా ఖండించారు. రాజకీయ నాయకులకు ఉండాల్సిన కనీస సంస్కారం వైకాపా నేతల్లో లోపించిందని, రాయడానికి కూడా వీలులేని పదజాలంతో వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు ఛీత్కరించుకుంటున్నా వారిలో మార్పు రావడం లేదని విమర్శించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్య పదజాలంతో దూషించిన కేసులో అరెస్ట్ అయ్యి, రిమాండ్ తర్వాత బయటకు వస్తూ అంబటి రాంబాబు వ్యవహరించిన తీరు హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. దేశానికి ఏదో స్వాతంత్రం తెచ్చినట్లు చేతులూపుతూ, తప్పు చేశానన్న పశ్చాత్తాపం లేకుండా "తగ్గేదే లేదు" అని అనడం వారి అరాచకత్వానికి నిదర్శనమన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు మహిళల పట్ల నీచంగా మాట్లాడటాన్ని మహిళా లోకం హర్షించదని, ఇది సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటని ప్రశ్నించారు.?వైసిపి వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే రాష్ట్రంలో తిరుమల లడ్డు కల్తీ నెయ్యి వినియోగించిన వ్యవహారంలో కీలక అంశాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైకాపా నేతలు ఇటువంటి దిగజారుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వారిని ప్రభుత్వం ఉపేక్షించదని హెచ్చరించారు. మహిళలపై విషం చిమ్మే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.?వైకాపా నేతలు ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకుని, ప్రజా సమస్యలపై హుందాతనంగా పోరాడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ హితవు పలికారు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు హెచ్చరించారు. జగ్గంపేటలోని పలు ప్రాంతాలను ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వేర్వేరు చోట్ల మద్యం సేవిస్తున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నామన్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ప్రతిరోజు ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని ఎక్కడ బహిరంగ ప్రదేశంలో మద్యం తాగిన సహించబోమని ఎస్సై పేర్కొన్నారు.

## ఎన్నాళ్ళీ నిరీక్షణ ప్రమాదపుటంచున తప్పని ప్రయాణం.







**ఏలేశ్వరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** ఏలేరు ప్రధాన కాలుపై నిర్మించిన అప్పన్నపాలెం బ్రిడ్జ్ ఏలేరుకు 2021 సంవత్సరంలో సంభవించిన వరదలకు కూలిపోయింది. సుమారు 5 సంవత్సరములుగా బ్రిడ్జి నిర్మాణం కోసం నిరీక్షిస్తూనే ఉన్నారు. నాయకులకు, అధికారులకు అర్జీలు పెడుతూనే ఉన్నారు. అయినా ఎవరు పట్టించుకునే పాపాన పోలేదు. 5 సంవత్సరములుగా తునా తునకలైన బ్రిడ్జి పైనుంచి ప్రమాదపుటంచన తప్పని పరిస్థితుల్లో పయనిస్తున్నారు. వైద్య అవసరాల కోసం గర్భిణీ స్త్రీలు, పసిపిల్లల ఆరోగ్యం కోసం వైద్య సేవలు కోసం ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలంటే అత్యవసర పరిస్థితుల్లో ఇదే బ్రిడ్జిపై ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని పయనించవలసిన పరిస్థితి. అలాగే రైతులు తాము పండించుకున్న పంటలు ఏలేశ్వరం మార్కెట్ కు తరలించడానికి అష్ట కష్టాలు పడుతున్నారు. ఏలేశ్వరం లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లు ఉన్నప్పటికీ రహదారి సౌకర్యాలు లేక అనేకమంది విద్యార్థులు తమ చదువులు మధ్యలోనే ఆపేశారు. ఎలా ఉంటే ఏలేరు నది తీరాన ప్రఖ్యాత శైవ క్షేత్రం ఉంది. మహాశివరాత్రి పర్వదినాన అప్పన్నపాలెం బ్రిడ్జి వద్ద మన ఘట్టాలు ఏర్పాటు చేశారు. అయితే ఎప్పుడు పడిపోతుందో తెలియని స్థితిలో అప్పలపాలెం బ్రిడ్జి ఉంది. అధికారులు బ్రిడ్జ్ ప్రాంతంలో కట్టుదిట్ట మైన భద్రత చర్యలు తీసుకోవలసి ఉంది. ఎంతో కాలంగా బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడు మొదలు పెడతారో తెలియని అయోమయ స్థితిలో ఓపికతో ప్రజలు నిరీక్షిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు బ్రిడ్జ్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# రికార్డుస్థాయిలో చింతలూరు శ్రీనూకాంబికా అమ్మవారి వార్షిక ఆదాయం.





**ఆలమూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 13;** చింతలూరు శ్రీనుకాంబికా అమ్మవారి వార్షిక ఉగాది జాతర మహోత్సవాల సందర్భంగా 2026వ సంవత్సరానికి గాను వార పోయుట, తుళ్ళుబిళ్ళ తీయుట తదితర లైసెన్సుకు సంబంధించి శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. ఆరు లైసెన్సుకు గాను ముప్పై రోజులకుగాను రూ.67,41,000ల పాట నమోదైనట్లు ఈవో ఉండవల్లి వీర్రాజుచౌదరి, పాలకమండలి ఛైర్మన్ వీరి అప్పారావులు తెలిపారు. గతంలో ఈ లైసెన్స్ హక్కుల పాటలు 6 రోజులకు ఉండేవని, గ్రామస్తుల అభ్యర్ధన మేరకు దేవస్థానం పాలకమండలి తీర్మానం చేయడం, ఆ తీర్మానాన్ని దేవాదాయశాఖకు పంపడం, న్యాయస్థానం లీగల్ సలహాలు తీసుకుని బహిరంగ వేలం పాటలు నిర్వహించినట్లు వారు తెలిపారు. గతంలో కన్నా ఈ యేడాది రూ.53,86,000లు వార్షిక ఆదాయంగా గరిష్టసంఖ్యలో నమోదైందని తెలిపారు. ఈ ఆదాయంతో దేవస్థానంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రత్యేక అకౌంటు తెరుస్తామని తెలిపారు. వార్షిక జాతర ఉత్సవాలు ఈనెల 19న బుట్టగరగతో ప్రారంభించి వచ్చే నెల 17న జాగరణ,18న తీర్థం, 19న ఉగాదితో పాటు ఏప్రిల్ 15 వరకూ జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు, ఆసాదులు, అర్చకుల సహకారంతో ముందుకు వెళతామన్నారు.

**కూటమి హయంలో దేవస్థానం అభివృద్ధి వేగవంతం**

కూటమి అధికారంలోకి వచ్చాక దేవస్థానం అభివృద్ధి వేగవంతం అయిందని దేవస్థానం పాలకమండల్ ఛైర్మన్ వీరి అప్పారావు తెలిపారు. పాలకమండలి సభ్యులు, కూటమి నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు, గ్రామస్తుల సహకారంతో రూ.3కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు వైట్ల గంగరాజు, జనసేన అధ్యక్షులు దేశాబత్తుల సత్యనారాయణ పాలకమండలి ఛైర్మన్ వీరి అప్పారావు,గన్ని వెంకట్రావు, పూదూరి శ్రీనివాస్,పసుపులేటి వీరబాబు, కాలా సూరిబాబు,చర్ల పుష్పవతి, నండూరి మోహన సుభాష్,మాజీ ఛైర్మన్లు వైట్ల శేషుబాబు,ద్విభాష్యం విస్సుపండు, దొమ్మేటి రామకృష్ణ, అర్చకులు పెద్దింటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జిల్లా ఎగుమ తుల ప్రోత్సాహక కమిటీ సమావేశం



- అరటి, కొబ్బరి ఉత్పత్తుల ఎగుమతులకు కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం/అంబా, పెన్ పవర్, ఫిబ్రవరి 13:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాల ద్వారా కోనసీమ జిల్లాలోని స్థానిక కొబ్బరి అరటి కోకో ఉత్పత్తులకు జాతీయ, అంతర్జా తీయ మార్కెట్లలో ప్రవేశ పెట్టి ఆర్థికాభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎగుమ తుల ప్రోత్సాహక కమిటీ 18వ సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం సభ్యుల తో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా 17వ సమావేశపు పరిశ్రమల ప్రోత్సాహం, ఎగుమతు ల పెంపు, ఎంఎస్ ఎంఈ అనుమతుల మినిట్స్ పై తీసుకున్న నిర్ణయాలను జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ అరుణ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని గుర్తించి, స్థానిక అరటి, కొబ్బరి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతులు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఎగుమతుల పెంపు కోసంవ్యూహాల రూపకల్పన, ఎగుమతిదారుల సమస్యల పరిష్కారం ఆర్థిక సహాయం అందించడంతో పాటుగా ఒక జిల్లా– ఒక ఉత్పత్తి కార్యక్రమ అమలు పురోగతి పై సమీక్షించారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్.ఎస్ ఎం ఇ /ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తదుపరి ఆ యొక్క స్థలాలను ఏపీఐఐసీ ద్వారా మౌలిక వసతులు కల్పనకు ప్రతిపాదనలు రూపొందిం చాలన్నారు .ఎం ఎస్ ఎం ఈ పథకం ద్వారా యూనిట్ల స్థాపనకై కొత్త పారిశ్రామిక వేత్తలకు మార్గ దర్శకత్వం వహించాలన్నారు. కొత్త పరిశ్రమల అనుమతులు క్లియరెన్సులు ఏకగవాక్ష విధానంలో త్వరితగతిన ఇవ్వాలని ఆదేశించారు. కొత్తగా స్థాపించబడే యూనిట్ల ప్రతిపాదనల పరిశీలన, భూ కేటాయింపు,విద్యుత్, నీరు, కాలుష్య నియంత్రణ అనుమతుల సమన్వయం చేసుకోవాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి వద్ద పెండింగ్లో ఉన్న రెండు దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలన్నారు. పరిశ్రమల విస్తరణ ఆధునీకరణ, ఉన్న యూనిట్ల విస్తరణకు ఆర్థిక సాంకేతిక సహాయం అందించాలన్నారు టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ డిజిటలైజేషన్, సబ్సిడీలు, రాయితీలు, ఇండస్ట్రియల్ పార్కులు, ఎగుమతి సామర్థ్యం పెంపుకు చర్యలు .ఒక జిల్లా ఒక ఉత్పత్తి కొబ్బరి ఉత్ప త్తులు, నేచురల్ బనానా ఫైబర్స్, క్వాయర్ ఉత్పత్తులు గుర్తించబ డ్డాయన్నారు .వాల్యూ అడిషన్ శిక్షణలు, మార్కెట్ లింకేజ్‌లు పారదర్శకంగా రుణాలను మంజూరు చేయాలనన్నా రు. సింగిల్ విండో అను మతుల పురోగతి ఏపిఐఐసి ద్వారా సింగిల్ విండో సిస్టమ్ ఆన్‌లైన్‌లో అమ లులో ఉందన్నారు పరిశ్రమల అనుమతులు వేగవంతం కావడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి వి రమణ, ఏపీఐఐసీసీ జోనల్ మేనేజర్ రమణా రెడ్డి, ఎమ్ ఎస్ ఎం ఇ డైరెక్టర్ అంబటి భూలక్ష్మి, ఏపీ ఇండస్ట్రియల్ బోర్డు సభ్యులు మట్టపర్తి భారతి ఎల్డీఎం కేశవ వర్మ సిడ్బి ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు, కాలుష్యని యంత్రణ మండలి ఈఈ సూర్య కళ, ఏపీ ఈపీ డీసీఎల్ పర్యవేక్షణ ఇంజనీర్ బి రాజేశ్వరి, డిపిఓ శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా కలెక్టర్ పత్రికా ప్రకటన



### జర్నలిస్టు సంఘాలు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఖండన

**కాకినాడ, పెన్ పవర్,ఫిబ్రవరి 13...** అక్రిడిటేషన్ కొరకు ఏ సంఘమైన, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైనా డబ్బులు వసూలు చేసిన, డిమాండ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం ఉన్న కలెక్టర్ జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా పత్రికా ప్రకటన విడుదల చేయడాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఖండించారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటే చట్టపరంగా శిక్షించాలి తప్ప అన్ని సంఘాలకు, అందరు సభ్యులకు ఆ మచ్చ వేయడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు. కాకినాడ జిల్లాలోని జర్నలిస్టు సంఘాలైన ఏపీయూడబ్ల్యూజే, ఏపీడబ్ల్యూజేఎఫ్,జాఫ్, ఏపీజేఎఫ్, ఎపిఎంఎఫ్ సంఘాల అధ్యక్షులు, మీడియా సంఘాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, కలెక్టర్ నామినేట్ చేసిన సభ్యులు, చిన్న, మధ్యతరహా పత్రికల అసోషియేషన్ ప్రతినిధులు, వారి అనుబంధ సంఘాలు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యుల జేఏసీ అత్యవసర సమావేశం శుక్రవారం కాకినాడలో నిర్వహించారు. దీనిలో పలు అంశాలపై చర్చ జరిగింది. ప్రధానంగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఈనెల 12న ఇచ్చిన ఒక పత్రికా ప్రకటనపై ఏకగ్రీవంగా ఖండిస్తు తీర్మానం చేయడం జరిగింది. జర్నలిస్టుల మనోభావాలు దెబ్బతినేలా కలెక్టర్ పత్రికా ప్రకటన ఉందని తీర్మానించారు. ఇది పొరపాటున జరిగిందా, ఉద్దేశపూర్వకంగా జరిగిందా అనేది తెలియపరచాలని తీర్మానించారు. ఎవరైతే డబ్బులు డిమాండ్ చేశారో వారిపై విచారణ చేసి కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని, అప్పటివరకూ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మూకుమ్మడిగా రాజీనామా లు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ విషయంపై లిఖిత పూర్వకంగా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించాలని తీర్మానించారు. తదుపరి కార్యాచరణపై అన్ని జర్నలిస్టు సంఘాలు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ సభ్యులు మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైన ఎస్.కె దుర్రానీ, వి.నవీన్ రాజ్, వి.సాయినాథ్, శివన్నారాయణ రెడ్డి, త్రిమూర్తులు, కోనేటి శ్రీనివాస్, ముమ్మిడి లక్ష్మణ్, గునిపే శోభన్ బాబు, అంజి బాబు, కృష్ణంరాజు, పుర్రె త్రినాథ్, దుర్గారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్, కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తామరాడలో ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం.



-ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్.

**కిర్లంపూడి,పెన్ పవర్ ఫిబ్రవరి 13:** సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కిర్లంపూడి మండలం రామచంద్రపురం సర్పంచ్ తుమ్మలపల్లి గుణశేఖర్ అధ్యక్షతన తామరాడ గ్రామంలో జరిగిన జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ

భారతదేశంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న జరుపుకుంటారన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి, 'భారత కోకిలగా పిలవబడే సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు.

మహిళా సాధికారతను ప్రోత్సహించడం సామాజిక మార్పులో మహిళల పాత్రను గుర్తించడం భూమితో పాటుగా సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారన్నారు. మన భారతీయులు మాతృదేవోభవ అని దైవంగా పూజిస్తాం మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగం అంటూ ఉండదటే అతిశయోక్తి కాదన్నారు. తల్లిగా, చెల్లిగా గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి కుటుంబ సభ్యురాల నుండి సమాజ నాయకురాలి వరకు మహిళలు పాత్ర అభినందనీయమన్నారు.మ హిళలకు దుస్సాలవా కప్పి సన్మానం చేసి స్వీట్ బాక్సు అందజేసారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవుడిచ్చిన మానవజీవితాన్ని చేతులారా పాడు చేసుకోవద్దు.



-జగ్గంపేట ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జీవితం.అటువంటి మానవ జీవితాన్ని చేజేతులారా పాడు చేసుకుని చింతించవద్దని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. బూరుగుపూడి గ్రామంలో పాస్టర్ డేవిడ్ అభిషేకం పర్యవేక్షణలో లిటిల్ ఫ్లాక్స్ పెంతుకొస్తు మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ దేవుడు ప్రసాదించిన మన శరీరాన్ని మనం కాపాడుకోవాలని సారా, బ్రాందీ, చుట్ట బీడి ,సిగరెట్ , గంజాయి,పాన్ పరాగ్ ,వ్యభిచారం , సోమరితనం వంటి దుర్వ్యసనాలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా, ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఆదర్శంగా జీవించాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. పాస్టర్ అభిషేకం గారి సేవలను అభినందించారు మానవసేవయే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ పరోపకారం దిశగా ఆలోచించాలని కష్టాల్లో ఉన్నవారిని, రోగగ్రస్తులను ఆదుకోవాలన్నారు.అందరూ సన్మార్గంలో నడిచే విధంగా మంచి సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు.

## కొండ రాజులబాబు ఆశీస్సులు అందరిపైనా ఉండాలి.

- జగ్గంపేట జనసేన పార్టీఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి, పెన్ పవర్ ఫిబ్రవరి13:** కొండ రాజులబాబు ఆశీస్సులు ప్రజలందరిపైనా ఉండాలని జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో జనసేన పార్టీ నాయకులు గోకేడ ప్రసాద్ పొలంలో నిర్వహించిన కొండ రాజులబాబు పండుగకు తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముందుగా నియోజకవర్గం జనసైనికులు నాయకులతో కలిసి కొండ రాజుల బాబు వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, తామరాడ సర్పంచ్ తోట అయ్యన్న,తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, తిరుమలాయపాలెం ఎంపీటీసీ చక్రారావు,జిల్లా కార్యదర్శి బాలు, కిర్లంపూడి మండల అధ్యక్షులు గంధం ప్రభాకర్, మేడిబోయిన శ్రీను, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్,కుంచె కోటి,జగ్గంపేట మండల అధ్యక్షులు మరిసే రామకృష్ణ, గండేపల్లి మండల అధ్యక్షులు శివ, మాదారపు వీరబాబు, ఎలుబండి శివ,దాడి చిన్న బుజ్జి,కాకిలేటి బాబ్జి, కందా వెంకటరమణ,పదిలం మురళి, దోసపాటి సుబ్బారావు, కన్నబాబు, పోసిబాబు, సద్గురు మూర్తి, పల్లా ప్రసాద్, సుబ్రహ్మణ్యం,కురుమల్ల నాగేశ్వరావు కుంచె రాజు, గంధం శ్రీను, పాలెం బాబీ, గోకేడ పండు, రమణ మరియు జగ్గంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసైనికులు నాయకులు భారీ స్థాయి లో పాల్గొన్నారు.

## ఈ నెల 17న ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ.



**అంబాజీపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 13:**జాతీయ నులు పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 17వ తేదీన జరగనున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అంబాజీపేట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. మండలంలో 153 విద్యా కేంద్రాలు 9వేల 812 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే విధంగా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. రెండవ సంవత్సరం పిల్లల నుండి 19వ సంవత్సరం పిల్లల వరకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తారన్నారు. ఈ నెల 17వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని విద్యార్థులకు మరల 24వ తేదీన వేయడం జరుగుతుందని ఎంపీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, బి. మమత, ఎంఈఓ, వైద్యాధికారి డా. కె.ఎన్ శ్రీ నివాసు, , అంగన్వాడీ సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.ు

## సమాజ శ్రేయస్సుకు పోలీస్ సేవలు ఎనలేనివి

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 13;**సమాజ శ్రేయస్సు కోసం శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల రక్షణకు అంకితభావంతో పనిచేసే పోలీసుల సేవలు ఎనలేనివని మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ, మండల ప్రముఖ నాయకులు, అధికారులు కొనియాడారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదోన్నతులు పొంది బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు ఎసై నరేష్ అధ్యక్షతన స్థానిక కొత్తూరు ఎస్ జె ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం రాత్రి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ, పోలీస్ ఉద్యోగం అనేది అత్యంత బాధ్యతతో కూడుకున్నదని, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి ఉన్నత స్థానాలకు చేరుకున్న సిబ్బందిని చూసి గర్వంగా ఉందన్నారు. ఆలమూరు పరిధిలో వీరు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ, పదోన్నతి పొందిన వారు తమ కొత్త బాధ్యతల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేయాలని ఆకాంక్షించారు. తోటి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్లిష్ట సమయాల్లో కూడా మొక్కవోని ధైర్యంతో పనిచేసిన వీరి తీరు శాఖకు గర్వకారణమని ప్రశంసించారు. అలాగే పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, సహా ఉద్యోగులు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ సమాజానికి వెన్నెముక వంటిదని, ప్రజల కోసం తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేస్తూ సేవలందించే పోలీసుల పాత్ర అమోఘమని అభినందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన సిబ్బందిని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ఏ ఎస్ ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన డి. సూర్య చంద్రరావు, ఐడి పార్టీ హెచ్సి నుంచి ఏఎస్ఐ గా పదోన్నతి పొందిన డి.సుబ్రహ్మణ్య స్వామి, బదిలీపై వెళుతున్న హెడ్ కానిస్టేబుళ్ళు సి. హెచ్.వీర్రాజు, బి.నేత్ర, కానిస్టేబుళ్ళు వై.రామకృష్ణ, ఎం.గోపాల కృష్ణ, ఆర్.సుబ్రహ్మణ్యం ఉన్నారు. చివరగా కార్య క్రమానికి విచ్చేసిన ఆహ్వానితులందరూ పుష్ప గుచ్చాలు, జ్ఞాపికలు అందచేసి వారి భవిష్యత్తు మరిన్ని విజయాలతో నిండాలని ఆకాంక్షించారు.

# జడేజా కాదు.. రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌శ్రీగా అతడే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. తమ కొత్త కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ప్రకటించింది. సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌కి మారిన తర్వాత జట్టు నాయకత్వంలో ఈ మేరకు మార్పులు చేసింది జట్టు యాజమాన్యం. 2019లో ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన పరాగ్, గత ఏడు సీజన్లుగా రాజస్థాన్ రాయల్స్‌కే ఆడుతూ ఫ్రాంచైజీకి నమ్మకస్తుడిగా ఉన్నాడు. యువతకు ప్రాధాన్యం ఇస్తూ, తమ నిబద్ధతను టీం మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. గత ఐపీఎల్ సీజన్‌లో సంజు శాంసన్ గాయపడిన సమయంలో రియాన్ పరాగ్ 8 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2 విజయాలు, 6 పరాజయాలు అతడి సారథ్యంలో ఉన్నాయి. పరాగ్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఆ మ్యాచ్‌ల్లో సగటు 38.57తో రాణించిన పరాగ్, కేకేఆర్ పై 95 పరుగులు సాధించాడు. ఇప్పటివరకు 84 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన రియాన్ 1,566 పరుగులు సాధించాడు. స్ట్రైక్‌రేట్ 141.84గా ఉంది. 2024 సీజన్ అతనికి బ్రేక్‌త్రూ అయ్యింది. ఆ ఏడాది 573 పరుగులు (స్ట్రైక్‌రేట్ 149.21) చేసి మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా తన స్థానాన్ని మరింత బలపర్చుకున్నాడు. గత సీజన్‌లో స్ట్రైక్‌రేట్ పెరిగినా, మొత్తం పరుగులు 393కే పరిమితమయ్యాయి. తనను కెప్టెన్ గా నియామించడంపై రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. రాజస్థాన్ రాయల్స్ నా ఐపీఎల్ కుటుంబం.. మొదటి రోజు నుంచే ఈ ఫ్రాంచైజీ నన్ను ప్రోత్సహించింది.. ఇప్పుడు ఈ జట్టుకు నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను అన్నారు. కోచింగ్ స్టాఫ్‌తో కలిసి జట్టును నడిపిస్తాను, అభిమానులను గర్వపడేలా చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు, రియాన్ పరాగ్‌ను జట్టు ప్రధాన కోచ్ కుమార సంగక్కర ప్రశంసించారు. ఈ మేరకు పరాగ్ హై-ఇంపాక్ట్ ప్లేయర్, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడగలడు.. ఆటపై అతనికి మంచి అవగాహన ఉంది.. డ్రెస్సింగ్ రూమ్‌లో అతనికి గౌరవం ఉంటుంది... కెప్టెన్‌గా అతను మరింత రాణిస్తాడని నమ్మకం ఉందని చెప్పారు. ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్ తో ప్లేయర్ ట్రేడ్‌లో భాగంగా రవీంద్ర జడేజా, సామ్ కరన్ లను రాజస్థాన్ రాయల్స్ తీసుకుంది. అదే సమయంలో శాంసన్ చెన్నైకి వెళ్లాడు.

# ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్షార్పణం..? ఫిబ్రవరి 15న బంగాళాఖాతంలో అల్పపీడనం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 15న జరగాల్సిన ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్‌శ్రీకు వాన ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలంక వాతావారణ శాఖ బులిటెన్ విడుదల చేసి మరీ వెల్లడించింది. శ్రీలంక వాతావరణ శాఖ విడుదల చేసిన ప్రత్యేక వాతావరణ బులెటిన్ ప్రకారం.. ఫిబ్రవరి 15 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ అల్ప పీడనం ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది. శ్రీలంకలోని కొలంబో ప్రేమదాస స్టేడియంలో ఆదివారం (ఫిబ్రవరి 15) జరగాల్సిన ఇండియా, పాక్ మ్యా కోసం కోట్ల మంది అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కానీ.. ఈ మ్యాచ్‌శ్రీకు వరుణ గండం తప్పేలా లేదు. మ్యాచ్ రోజు కొలంబోలో నల్లగా కారు మేఘాలు కమ్ముకునే అవకాశం ఉందని.. వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో స్పష్టమైంది.

# వరల్డ్ కప్‌లో జింబాబ్వే సంచలన విజయంపై సచిన్ స్పందన

- టీ20 ప్రపంచకప్‌లో సంచలనం సృష్టించిన జింబాబ్వే
- ఆస్ట్రేలియాపై 23 పరుగుల తేడాతో ఘన విజయం
- జింబాబ్వే గెలుపును 'స్టేట్‌మెంట్ విన్' అంటూ కొనియాడిన సచిన్
- నాలుగు వికెట్లతో ఆసీస్‌ను కుప్పకూల్చిన బ్లెస్సింగ్ ముజరబానీ
- హాఫ్ సెంచరీతో పోరాడినా ఆస్ట్రేలియాను గెలిపించలేకపోయిన రెన్‌షా



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాపై జింబాబ్వే సంచలన విజయం సాధించడాన్ని భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. ఇది జింబాబ్వే నుంచి వచ్చిన ఒక 'స్టేట్‌మెంట్ విన్' అని అభివర్ణించారు. "ఆస్ట్రేలియాను 23 పరుగుల తేడాతో ఓడించాలంటే నిజమైన పట్టుదల కావాలి. జింబాబ్వే బౌలర్ బ్లెస్సింగ్ తన పేరుకు తగ్గట్టే నాలుగు వికెట్లతో జట్టుకు వరంలా మారాడు. ఈ టోర్నమెంట్ ఎంతో ఉత్కంఠగా సాగుతోంది" అని సచిన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఆర్ ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పేసర్లు బ్లెస్సింగ్ ముజరబానీ (4 వికెట్లు), బ్రాడ్ ఎవాన్స్ (3 వికెట్లు) అద్భుతంగా రాణించడంతో ఆస్ట్రేలియాను జింబాబ్వే 19.3 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ చేసింది. ఫలితంగా 23 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. అంతకుముందు, బ్రియాన్ బెన్నెట్ (64 నాటౌట్) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించడంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 169 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఓపెనర్ మరుమాని (35), ర్యాన్ బర్ల్ (35) కూడా కీలక పరుగులు చేశారు. 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మాట్ రెన్‌షా (65) ఒంటరి పోరాటం చేశాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌తో కలిసి 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆస్ట్రేలియాకు ఓటమి తప్పలేదు. జింబాబ్వే ఫీల్డింగ్‌పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ప్రశంసలు కురిపించారు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియాపై జింబాబ్వేకి ఇది రెండో విజయం కావడం విశేషం. గతంలో 2007లో జరిగిన తొలి వరల్డ్‌కప్‌లోనూ ఆసీస్‌పై జింబాబ్వే గెలిచింది.

# ప్రభాస్ ఇకపై వారికి దూరంగా ఉంటాడా?



రాశి ఖన్నా యొక్క అద్భుతమైన ను సిటీ స్వరూపం



కయదు లోహర్ రీగల్ చీర లుక్



ప్రభాస్ చేసిన బాహుబలి తరువాత పాన్ ఇండియా సినిమాల ప్రభావం పెరిగిపోయింది. ఇప్పుడు ఎవరిని రదిలించినా పాన్ ఇండియా అంటున్నారు. ఇందులో కొంత మంది సక్సెస్‌లు కూడా సాధిస్తున్నారు. బడ్జెట్ మూవీస్ చేస్తూ ఐదు భాషల్లోనూ భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మన టాలీవుడ్ సీనియర్ స్టార్స్ ఇప్పుడు ట్రాక్ మార్చారు. యంగ్ డైరెక్టర్లతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త తరహా కథలతో వస్తుండటం, జెన్‌జీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుండటంతో యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్లకు అవకాశాలు ఇస్తున్నారు. ఈ విషయంలో ముందు వరుసలో నిలిచిన హీరో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. యంగ్ అండ్ నాన్ ఫేమ్ డైరెక్టర్స్‌కి అవకాశాలిచ్చాడు. 2013 నుంచి నిన్నటి 2025 వరకు దాదాపు ఐదుగురు డైరెక్టర్లకు డైరెక్టర్స్‌గా ప్రూవ్ చేసుకునే ఛాన్స్ ఇచ్చాడు. అందులో ఒక్కరంటే ఒక్కరు మాత్రమే ప్రభాస్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చారు. కానీ మిగతా నలుగురు డైరెక్టర్స్ మాత్రం తీవ్రంగా నిరాశపరిచారు. రీసెంట్‌గా ప్రభాస్ యంగ్ డైరెక్టర్‌కి అవకాశం ఇవ్వాలని చేసిన హారర్ కామెడీ ప్రభాస్ కెరీర్‌లోనే భారీ డిజాస్టర్‌గా నిలిచి అభిమానుల్ని షాక్‌కు గురి చేసిన విషయం తెలిసిందే. నార్మల్ డైరెక్టర్స్‌కి ప్రూవ్ చేసుకునే అవకాశం ఇస్తున్నా కానీ వారు దాన్ని సద్వినియోగం చేసుకోకపోవడంతో ప్రభాస్ మైండ్ సెట్‌లో మార్పులు వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజా పరిణామాలు, ఫలితం నేపథ్యంలో ప్రభాస్ ఈ విషయంలో మారినట్టుగా చెబుతున్నారు. సినిమా మేకింగ్ విషయంలో కావాల్సిన విధంగా సహకరించినా, అనుకున్నన్ని డేట్స్ కేటాయించినా వాటిని సక్రమంగా ఉపయోగించుకోవడంలో ఫెయిల్ అవుతుండటంతో ప్రభాస్ ఇప్పుడు విమర్శల్ని ఎదుర్కొంటున్నాడు. రీసెంట్‌గా విడుదలైన ప్రభాస్ హారర్ కామెడీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోగా కథ, కథనాలు అస్తవ్యస్తంగా ఉండటం, తన స్టార్‌డమ్ స్థాయికి తగ్గట్టుగా ఏమాత్రం లేకపోవడంతో ఇలాంటి డైరెక్టర్లకు అవకాశాలు ఎందుకు ఇస్తున్నాడని, తన గ్రాఫ్‌ని తానే తగ్గించుకుంటున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. మూడు నాలుగేళ్ల క్రితం ఇద్దరు డైరెక్టర్లకు ఛాన్స్ ఇచ్చి ప్రభాస్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంచలన నిర్ణయం తీసున్నాడని ఇన్ సైడ్ టాక్. ఇకపై వీఎఫ్ ఎక్స్ వర్క్ మీద అనుభవం లేని డైరెక్టర్లతో పీరియాడిక్, ఫాంటసీ సినిమాలు చేయకూడదని ప్రభాస్ నిర్ణయించుకున్నాడట. అలా ఎక్స్‌పీరియన్స్, వాటిపై పట్టులేని వారితో కలసి పని చేస్తే ఔట్‌పుట్ చాలా పూర్‌గా ఉంటుందని ఇటీవల రెండు సినిమాలు నిరూపించడంతో ప్రభాస్ ఇకపై ఆ విషయాల్లో పూర్తి స్థాయిలో అనుభవం ఉన్న వారితోనే అలాంటి మూవీస్ చేయాలని నిర్ణయించుకున్నాడని ప్రచారం జరుగుతోంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com